# మిణుగురులు

రచన:
"సోమసుందర్"

వస్తావ్!...తప్పకుండా వస్తావ్!

వీధితలుపులు బార్లా తీసుకుని కూచున్నా...

ఒకవేళ రావేమో!...నువ్విప్పుడు రావనీ తెలుసు. నా పిలుపులుకి నా హృదయంలోంచి జవాబులు వస్తూనే ఉన్నాయ్!...వస్తావ్!

వీధిగుమ్మంలోంచి రోడ్డంతా కన్ను చేసుకుని చూస్తూనే కూచున్నా!...స్వామీ...ఇంత మందీ వస్తూనే ఉన్నారే...వారిలో ఒక్కడివి నువ్వవ కూడదూ?...ఎలా అవుతావ్!

ఆ సొదాజనాభా అంతనీచుడివానువ్వు!... నీలోని శక్తి లీ మనుషుల్లో ఏ ఒక్కడికేనా ఎందుకుండకూడదూ?—ఉంటాయేమో చూస్తే...అబ్బే! ఉండవ్.

నన్నూ, నాకళ్లు నిన్ను వెదికే గుర్తుల్నీ చూసి ఈ ప్రపంచం పకపకా నవ్వుతోంది...నవ్వనీ!– ఈ గడియలో పకపకా నవ్వుతుంది. ఇంకొస్సే పటికి బావురుమని ఏడుస్తుంది.

అవన్నీ లెక్కచేస్తే బ్రతకగలంవా?

అవన్నీ గుర్తిస్తే అందులో నేనూ వకర్తైపోనూ?...అప్పుడు నీకోసం ఏడిచే ఏడుపే ఎండిపోదూ? నా హృదయంలో మండే మంటలవేడి కొంచమైనా నీకు తగుల్తోందా?...

అబ్బా తగిలే రావడంలేదేమో?...అంటోంది నీసుందరి.

ఎప్పుడొచ్చేవ్ స్వామీ!...నువ్వేనా?

నాకంటే ముందేవచ్చి నాగదిలో కూర్చున్నావా?...అయ్యో తలుపులు బిడాయించుకున్నావేం? తీయ్!...తలుపుతియ్యి!...

మాట్లాడవ్! ఏమమ్మా అంతకోపం...నీలో నీవే ఏవో కూనిరాగాలు పాడుకుంటే మాత్రం నాకు వినిపించడం లేదనుకుంటున్నావా?

అదిగో అది నీస్వరమే!–అది నీగొంతుకే!... నీకుతప్ప ఆస్వరంలో సన్నాయిలు వినిపింపచేసే శక్తిగల గొంతు కెక్కడుంది...

గొంతు పెద్దదిచేస్తున్నావ్ కూడానా? నీ రాగాలు బాగానే వినిపిస్తున్నాయిలే!... కాని...అబ్బా!

ఇంకెంతసేపిలా నన్ను బయటుంచి ఏడిపిస్తావ్!...తియ్యి. ఇంక బ్రతకలేను.

నువ్వే! నీకుగాక నా గదిలోకి వచ్చేందుకు ఇంక అర్హత ఎవరికుంది...మరి గడియ బిగించుకున్నావేం?

నా గదంతా నువ్వొక్కడవే ఆక్రమించుకుందామనా? నన్నూ రానివ్వవ్!... నేను లేకుండా నీవెలా ఉంటున్నావ్ చెప్పు!

ఇంక నిలవలేకపోతున్నా!...నాలో ఆవేదనా, ఆవేశం ఎక్కువై పోతున్నాయ్! కాళ్ళ నించి కారే చమటలో వణకిపోతూన్న నా పాదాలు జారిపోతున్నాయ్!




షెలెట్ క్విక్‌రిట్

నిబ్బుకాగితానికి తాకగానే వ్రాయు స్వదేశిరాలలో ఇది శ్రేష్ఠమైనది, ఈపేరు గ్యారంటీ సూచించును. ఫౌంటన్ పెన్‌కు క్విక్‌రిట్ వాడుడు.

తయారుచేయువారు: షెలెట్ బ్రదర్సు
8, లక్ష్మదాస్ వీధి, పి. టి. మద్రాస్.

# ప్రజల వాడకపు వస్తువుల
# (పంపిణీపై) కంట్రోలు ఉత్తరువుకింద
## షెడ్యూలు చెయ్యబడిన వస్తువులు ఇవి

ఈ ఉత్తరువుకింద, తమకు ఏవస్తువులు రానున్నవో, ప్రజల వాడకపు వస్తువులు ఏవివచ్చినవో దిగుమతి వ్యాపార వర్తకులు సివిల్ సప్లయిల కంట్రోలరు జనరలుకు తెలియపరచాలి. వాటి పంపిణీగురించి ఆయనవద్దనుంచి సలహాలు వచ్చేవరకు వర్తకులు వాటిని అమ్మకూడదు. (21 రోజులలోపుగా సలహాలు రానియెడల అమ్ముకోవచ్చును.) స్థానికంగా తయారుచెయ్యబడే వస్తువులకుకూడా ఇది వర్తిస్తుంది. ఇది వర్తించే వస్తువులలో కొన్నింటి పట్టిక యిది:—



1 సాదా పెన్సిళ్లు.
2 పలక పుల్లలు.
3 టాయిలెట్ సామానులు.
4 బూట్, లోహపు, పోలిష్‌లు.
5 సాదా కలములు.
6 ఫౌంటెన్ పెన్నులు, వాటి విడిభాగములు.
7 స్వచ్ఛమైన, కృత్రిమమైన, సిల్కు దారములు.
8 స్వచ్ఛమైన, కృత్రిమమైన, సిల్కు బట్టలు.
9 లేసులు అల్లుకొనే ఊలు.
10 ఊలు బట్టలు.
11 గొడుగులు, వాటి విడిభాగములు.
12 ఎనామెలు పూసిన ఇనుప సామగ్రి.
13 కిరసనాయిలు లాంతర్లు.
14 రేజర్లు, రేజరు బ్లేడులు.
15 కట్లరీ. (చెంచాలు, ఫోర్కులు, మొదలైనవి)
16 టైపురైటరు రిబ్బనులు.
17 రేడియో సెట్టులు, వాటి విడి భాగములు, రేడియో బల్బులు.
18 సైకిళ్లు, సైకిలు భాగాలు, పనిముట్లు.
19 ఫోటోగ్రాఫ్ నెగటివ్‌లు, ఫోటో ప్రింటింగు పేపర్లు.
20 గడియారాలు, రిస్టువాచీలు, వాటి భాగాలు.
21 తుపాకి తూటాలు.
22 కప్పులు, సాసర్లు, పింగాణీ ప్లేట్లు మొదలైనవి.
23 కళ్ళఅద్దాల ఫ్రేములు.

ఈ పట్టికలో ఇంకా ఇతర వస్తువులు చేర్చబడవచ్చు. ప్రభుత్వ ప్రకటనలకోసం ఎదురుచూస్తూ వుండండి. ధరల కంట్రోలు ఫలించేటట్లు ఈ ఉత్తరువు సహాయపడుతుంది. ఎందుకంటే, పంపిణీపై కంట్రోలులేనిదే ధరల కంట్రోలు పూర్తిగా జయప్రదం కాజాలవు.

## సరియైన పంపిణీ కొరత తీరుస్తుంది

**HOARDING & PROFITEERING**
**HPPO**
**PREVENTION ORDINANCE**

ఇండస్ట్రీస్ అండ్ సివిల్ సప్లయిస్,
న్యూ ఢిల్లీ, శాఖవారి ప్రకటన

AAA 1327 TG

తియ్యస్వామీ!...ఇదిగో పడిపోతున్నా !

...అంటోంది నీసుందరి,

ఇందాకటినించీ కిటికీలోంచి బైటకి చూస్తూనేఉన్నా. బైట తిరుగుతున్న సూర్యకిరణాలు నా అరవాల్పు కనుల్లో సున్నలు చుడుతున్నై.

నిద్ర గన్నేరుచెట్టుకింద నీడ నిద్దరోతోంది. ఆకులు మెలకువగానే గాలితో చెలగాటాలు ఆడుకుంటున్నాయి. చెట్టుకింద పరున్న నీడ అప్పుడప్పుడు చెవులూపుతోంది!

అబ్బా! ఆ చెట్టునేగాని అమాయికంగా అందాల్ని చిందులు తొక్కిస్తూన్న ఈ నీవని చూస్తారా!

స్వామీ!...నిన్నేగాని ఒకమూల మూలుగుతున్న నన్ను గుర్తిస్తారా!

పోనీలే!...నాకేం ?

తొగరు ఎండనుచూసి పళ్లు పిండుకుంటూంది. పాపం! దానిపువ్వు లెలా వాడిపోతున్నాయో!...వేపచెట్టు కొత్తగా నీళ్లోసుకొన్న యువతిలాగుంది. చూడు అగుగో...తలారబెట్టుకుంటూంది కదూ ?

ఇప్పుడే గాలి బయ్యిమనివచ్చి నన్ను తాకింది. నా ముంగురులు కనురెప్పలతో ఎకసక్కెలాడుతున్నై...చిలిపిగాలి;—నీ ఉద్రేకంలా కొనగోళ్ళతో...నా మృదువైన శరీరానికి నాట్లుపెట్టి పాడుచేద్దామని చూస్తోంది. దీనికేంవో ?...నీ వేడి ముద్దులా నా మెడను ఎలా స్పర్శిస్తోందో?—

అబ్బా!...ఎంతకాల మిలా నా బూజుగదుల్లోంచి నిన్ను తల్చుకొని తృప్తిపడమంటావ్! అవును. బూజుగది కాదూ మరి; ఎప్పుడూ పాత తలపుల్తోటీ-పాత పాటల్తోటీ మారుమోగుతూ సంస్కారంలేకుండా పడిఉన్న నాగది బూజుగదే!

నాగుండె సుడిగుండగా మారిపోతూంది స్వామీ!...నీవుతప్ప యింకే ఆశతో బ్రతకను?

తొరగా నీదాన్ని చేసుకో ?...లేకపోతే ఏమో ? ఇంక.

...అంటోంది నీసుందరి.




## ఆరోగ్యజీవనము

## మీ అందుబాటులోనే వుంది

మనం ప్రకృతికి దూరమౌతున్నాము
అటులనే ఆరోగ్యానికినీ

కాని, గృహిణి ఆరోగ్యముగ వుండనియడల మొత్తము గృహమే అనారోగ్యమై అనాకర్షవంతమై వుంటుంది. స్త్రీ ఆరోగ్యమును ఏ పరిస్థితులందైనను కాపాడుకొనాలి. స్త్రీకి ఆరోగ్యజీవనము అందుబాటులోనే వుంది. "లోధ్ర" స్త్రీలకు ఆరోగ్యజీవనమును ప్రసాదిస్తుంది. లోధ్ర సేవనము గర్భాశయ రోగములను నిర్మూలించి సౌందర్య సౌఖ్యజీవనమును ప్రసాదిస్తుంది.

సుదతుల సౌఖ్య సౌందర్య జీవనమునకు

## లోధ్ర

కేసరి కుటీరం లిమిటెడ్., మద్రాసు.

తెలుగుజిల్లాలకు, నైజాముకు ఏజెంట్లు:
సీతారాం జనరల్ స్టోర్సు, బెజవాడ.